భారత్ సమాచార్.నెట్

BHARATH SAMACHAR DIGITAL

15, అక్టోబర్ 2026, గురువారం

భారత్ సమాచార్

# వలిగొండలో బయోగ్యాస్ కంపెనీకి భూమిపూజ



భారత్ సమాచార్, యాదాద్రి భువనగిరి జిల్లా: గ్రామీణ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి మరో అడుగు పడింది. వలిగొండ మండలం నర్సాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పిసరివారిగూడెంలో మత్స్యగిరి బయోగ్యాస్ కంపెనీ ఏర్పాటుకు గురువారం భూమిపూజ నిర్వహించారు. అతిరధ్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ కంపెనీని ఏర్పాటు చేస్తున్నారు.

## రైతులకు ప్రయోజనం.. యువతకు ఉపాధి

ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో బయోగ్యాస్ కంపెనీ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. ఈ కంపెనీ ద్వారా రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటవడం వల్ల స్థానికంగా అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

## తెలంగాణ, ఏపీలో 50 కంపెనీల లక్ష్యం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చెరో 25 బయోగ్యాస్ కంపెనీలను ఏర్పాటు చేయాలని తమ సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు. ఈ ప్రణాళికలో భాగంగా తొలి కంపెనీని మత్స్యగిరి పుణ్యక్షేత్ర పరిధిలో ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు. ఈ ప్రాంతంలో కంపెనీ ఏర్పాటు కావడం స్థానికంగా ఉపాధి అవకాశాల పెరుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.

## పలువురు ప్రముఖుల హాజరు

ఈ భూమిపూజ కార్యక్రమంలో భూమి యజమాని పిసరి వెంకటరెడ్డి, సాయికుమార్, కేశవ, నర్సాపురం సర్పంచి కావటి మంజుల ఉప్పలయ్య, సామ సరస్వతి, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar